# కమలం ఆశలపై అఖిలేష్ నీళ్లు

నెల రోజుల కిందటి వరకు కూడా ఉత్తరప్రదేశ్‌లో బిజెపి అవకాశాలు మెరుగ్గానే కనిపించాయి. 2014 సాధారణ ఎన్నికల్లో సాధించిన విజయం, సమాజ్‌వాది పార్టీలో వచ్చిన అంతర్గత విభేదాలు ఆ భావనను కలిగించాయి. ఇటీవలి కాలంలో ఆ పార్టీలో అనుకూల అంశాలు పెరిగిపోయాయి. కాంగ్రెస్-సమాజ్‌వాది పార్టీ జత కట్టడంతో పరిస్థితి మరింత దిగజారింది. ములాయం-అఖిలేష్ మధ్య పుట్టిన ముసలం తమకు లాభిస్తుందని భావించినా బూమరాంగ్ అయ్యింది. ఆ ఘటన అఖిలేష్‌ని సమర్థ నేతగా చూపించడంతో బిజెపికి గొంతులో వెలక్కాయ పడ్డట్టయింది.ఆఖరు నిముషంలో తిరుగుబాటు అభ్యర్థులను ములాయం బరిలోకి దించకుండా అఖిలేష్ అడ్డుకోగలిగేలా చేసింది. అన్నిటినీ మించి మీడియాను ఆకట్టుకునేలా చేసింది. మొత్తం అంకంలో కేంద్ర బిందువుగా నిలిచి క్లిష్ట పరిస్థితులను సైతం అవలీలగా ఎదుర్కోగల నేతగా అఖిలేష్‌ను నిలిపింది. ఈ పరిణామాలన్నిటి మధ్యన బి.జె.పిలో వున్న బలహీనతలు బహిర్గతమయ్యాయి.



**లోపించిన సందేశం**

403 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్రంలో ప్రభావం చూపించాలంటే చక్కటి సందేశంతో ముందుకెళ్లాల్సి వుంటుంది. కమలం పార్టీకి అదే లోపంగా కనిపిస్తోంది. ఏ అంశం మీద దృష్టి పెట్టిందనేది ఓటర్లకు తెలీడంలేదు. శాంతిభద్రతలను మెరుగుపరిచే దిశగా పనిచేస్తోందా? అంటే అదీ లేదు. తొలి దశ ఎన్నికల బరిలోకి దించిన వారిలో అత్యధికులు నేర చరితులే. ఇలాంటప్పుడు ఎస్‌పి, బిఎస్‌పి వంటి పార్టీలను కాదని ఓటరు బిజెపి వైపు మొగ్గు చూపాల్సిన అవసరమే లేదు. పోనీ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందా? అంటే అదీ లేదు. ఎస్‌పి నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ దిశగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంలో వున్నారు. ఆగ్రా ఎక్స్‌ప్రెస్ మార్గం, లక్నో మెట్రో వంటి అభివృద్ధి పనులను రికార్డు సమయంలో పూర్తి చేశారు. అభివృద్ధి సాధనే తన లక్ష్యమైతే బిజెపి రామ మందిరం, కైరానా వలసలు వంటి మతపరమైన అంశాలను ఎందుకు ముందుకు తీసుకొస్తుంది? 2013 ముజఫర్ నగర్ అల్లర్లలో కీలకపాత్ర పోషించిన సురేష్ రాణా, సంగీత్ సోమ్‌లకు తొలి విడత అభ్యర్థుల జాబితాలో చోటిచ్చి అభివృద్ధి సందేశాన్ని ఏ పద్ధతుల్లో జనం ముందుకు తీసుకెళుతుంది? చూడగా బిజెపి 'అభివృద్ధి-మతపరమైన చీలికలు' మధ్య చిక్కుబడిపోయినట్టు కనిపిస్తోంది. కమలనాథులు, వారి పరివారం రాష్ట్రంలో సృష్టించిన మత కల్లోలం నుంచి తమను కాపాడేది అఖిలేష్ యాదవ్, మాయావతి అన్న సంకేతాన్ని ముస్లింలకు పంపాయి.



అఖిలేష్, రాహుల్





సురేష్ రాణా, సంగీత్ సోమ్

**అసమ్మతి కష్టాలు**

రాష్ట్ర బిజెపిలో లుకలుకలు తీవ్రస్థాయిలో వున్నాయి. బిజెపి నేత, హిందూ యువ వాహిని అధ్యక్షుడు యోగి ఆదిత్యనాథ్ ఆరుగురు తిరుగుబాటు అభ్యర్థులను బరిలోకి దింపడంతో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరాయి. రాష్ట్ర సెలబ్రెటీ నేతల్లో ఒకరైన వరుణ్ గాంధీ పేరు స్టార్ ప్రచారకుల జాబితాలో లేకపోవడం మరో బలహీనత. బయటి నుంచి వచ్చినవారికి, పార్టీలు ఫిరాయించిన వారికి టికెట్లు ఇవ్వడంతో బిజెపి స్థానిక యూనిట్లలో తిరుగుబాటు బావుటాలు లేచాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడితో సహా కీలక నేతలందరు కార్యకర్తల ఉగ్ర రూపాన్ని చూడాల్సి వచ్చింది. స్థానిక బిజెపి ఎం.పి లలూ సింగ్‌ని కార్యకర్తలు పార్టీ కార్యాలయంలోనే దాదాపు నిర్బంధించినంత పని చేశారు. టికెట్లు సైతం నేతల కుమారులు, కుమార్తెలు, కోడళ్లకే (రాజ్‌నాథ్ సింగ్, హుకుమ్ సింగ్, కళ్యాణ్ సింగ్ ... కొన్ని పేర్లు మాత్రమే) ఇవ్వడం వివాదాస్పదమైంది. సుదీర్ఘకాలంగా బిజెపి నేతలుగా వున్న వారు తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలోకి దిగడానికి ఇవే కారణాలయ్యాయి.

**రిజర్వేషన్ రచ్చ**

రిజర్వేషన్ ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ కమలనాథుల వదనాలు కమిలిపోతుంటాయి. అగ్రకులస్తులు రిజర్వేషన్ ఎత్తేస్తే బావుండనుకుంటారు. అయితే ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో రిజర్వేషన్ వ్యతిరేక వైఖరితో ఎన్నికల్లో గెలుపొందే అవకాశమే లేదు. దాంతో మొదట్లో రిజర్వేషన్‌ను వ్యతిరేకించినా తర్వాత రాజకీయ ప్రయోజనార్థం సమర్థించసాగింది. అయినప్పటికీ కాలునుగుణంగా రిజర్వేషన్ వ్యతిరేకత ఆ పార్టీ మీద దుష్ప్రభావాన్ని చూపించసాగింది. బీహార్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ఈ వైఖరి తీసుకోవడంతో తీవ్ర వ్యతిరేక ఫలితాలను అందుకోవాల్సి వచ్చింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల తేదీలు ప్రకటించిన వెంటనే ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ బహిరంగంగా రిజర్వేషన్ వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంతో యు.పి ఎన్నికలలోనూ అదే పరిస్థితి పునరావృతమయ్యేలా వుంది.

### నావికుడు లేని నావ

ఎన్నికల ముంగిట్లో నిలబడినప్పుడు ప్రతి పార్టీ తమ సారథిని ప్రకటిస్తాయి. అవి రాష్ట్ర ఎన్నికలైతే ముఖ్యమంత్రి అభ్యర్థిని, జాతీయ ఎన్నికలైతే ప్రధాన అభ్యర్థిని లోకానికి చాటుతాయి. అది బిజెపిలో లోపించింది. స్థానిక పార్టీలతో కూడా ఎలాంటి పొత్తు పెట్టుకోకపోవడం వల్ల ఇతర పార్టీల నేతలతో కలిసి ప్రచారం చేసుకునే అవకాశాన్ని సైతం కోల్పోయింది. ఇది చాలదన్నట్టు స్థానిక-స్థానికేతర అంశాన్ని ప్రతిపక్షాలకు అందించింది. ఎన్నికల ప్రచారం వేడెక్కే కొందీ నావికుడు లేని నావ లాంటి బిజెపికి నష్టమే ఎక్కువగా జరిగేలా వుంది.

**మోడీ చరిష్మా!**

ప్రస్తుతం బిజెపి నరేంద్ర మోడీ చుట్టూ పరిభ్రమిస్తోంది. జనాకర్షక పార్టీ నేతల్లో ఆయన ఒకరు. ఎందుకోగాని ఆయన ఇటీవల రాష్ట్రం వైపు శీతకన్ను వేస్తున్నారు. యు.పి ఎన్నికల ప్రకటన అనంతరం మోడీ నాయకత్వాన 14 ర్యాలీలు నిర్వహించాలని బిజెపి ఆశించింది (యు.పి జనాభాలో సగం వున్న బీహార్ ఎన్నికల వేళ 31 ర్యాలీలు చేశారు). కానీ ప్రచారం పట్ల మోడీ చూపుతున్న అనాసక్తత బిజెపిని ఇరకాటంలో పడేసింది. ఇలా వుండగా అఖిలేష్ యాదవ్ రోజుకో ర్యాలీలో పాల్గొనడం పెద్ద సమస్యగా తయారైంది. వాస్తవానికి రాష్ట్రంలో అఖిలేష్, మాయావతికి ధీటుగా జనాన్ని ఆకట్టుకోగల స్థానిక నేత బిజెపిలో లేరు. పెద్ద నోట్ల రద్దుతో సామాన్యుల్లో వచ్చిన వ్యతిరేకత దృష్ట్యా మోడీ ప్రచారానికి వస్తానన్నా రాష్ట్ర నేతలు హృదయపూర్వకంగా స్వాగతించగల స్థితిలో లేరు.

కారణం ఏదైతేనేం! మోడీ ప్రచార లోపం కమలం విజయావకాశాలను తగ్గిస్తుంది. ఈ అంశాలన్నీ బిజెపిని ఓటమి వైపు నడిపిస్తుందని రాజకీయ పరిశీలకుల అంచనా.

– ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

## పంజాబ్ రీపోలింగ్‌లో మరింత పెరిగిన ఓటింగ్

**అత్యధికంగా 90.33 శాతం నమోదు**

**చండీగఢ్:** అమృత్‌సర్ లోక్‌సభతో పాటు ఐదు అసెంబ్లీ స్థానాల్లోని 48 పోలింగ్ కేంద్రాల్లో గురువారం నిర్వహించిన రీ పోలింగ్‌లో ఓటింగ్ చురుగ్గా సాగింది. ఫిబ్రవరి 4న జరిగిన ఎన్నికల్లో ఇవిఎంలు మొరాయించడంతో రీ పోలింగ్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఓటర్లు పెద్ద ఎత్తున బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి అమృత్‌సర్‌లో 75 శాతం, మోగాలో 81 శాతం, ముక్త్సర్‌లో 89.4 శాతం, మన్సాలో 90.33 శాతం ఓటింగ్ నమోదైంది. 4 గంటల సమయానికి సంగ్రూర్‌లో 79.28 శాతం, సర్దుల్‌ఘర్‌లో 90.33 శాతం ఓటింగ్ నమోదైంది. ఎన్నికల ఫలితాలపై రీ పోలింగ్ ఏ మాత్రం ప్రభావం చూపబోదనీ, ఎన్నికల సంఘం తీసుకున్న రీ పోలింగ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామనీ శిరోమణి అకాళీదల్ (ఎస్‌ఎడి) అభ్యర్థి బిక్రమ్ సింగ్ మజితాయ్ తెలిపారు. తన ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆప్ ఎంపి మన్ తాగి పార్లమెంట్‌కు రావడంపై కేజ్రీవాల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మద్యం, డబ్బుతో కాంగ్రెస్, ఎస్‌ఎడి పార్టీలు ఓటర్లను ప్రలోభపెట్టారని ఆప్ అభ్యర్థి హిమ్మత్ సింగ్ షెర్గిల్ ఆరోపించారు. దీనిపై ఇసి దృష్టిసారించాలన్నారు.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**
**జలవనరుల శాఖ**

**ఇ ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు - క్యాటగిరి - డి**

| | | |
|---|---|---|
| 1. టెండర్ నోటీసు నెం. | : | 93/2016-17 తేది : 03.02.2017 |
| పని పేరు | : | మధ్య పెన్నార్ దక్షిణ కాలువ కి.మీ. 40.000 నుండి కి.మీ. 84.00 వరకు ఆధునీకరణ పనులు. |
| 2. పని సుమారు విలువ | : | రూ.184.64 కోట్లు |
| 3. పని పద్ధతి | : | ఎల్.యస్.ఓపెన్ క్యాటగిరి |
| 4. టెండరు షెడ్యూల్ లభ్యమగు తేది మరియు సమయము | : | 06.02.2017 ఉ॥ 11.00 గం॥ల నుండి 20.02.2017 సా॥ 5.00 గం.ల వరకు |
| 5. మిగతా వివరములకు | : | www.tender.apeprocurement.gov.in గల వెబ్ సైట్ లో చూడగలరు. |

సం/- **టి.వి.శేషగిరిరావు,** పర్యవేక్షక నిపుణులు
తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువ వలయం, అనంతపురము.


# సమాజహితం కోరేది 'ఆశావాది' కవిత్వం

- మహిళలు ప్రశ్నించేతత్వం అలవరుచుకోవాలి
- జాతీయ సదస్సులో వేదాంతం రాజగోపాల చక్రవర్తి

**ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్**



వేదాంతం రాజగోపాలచక్రవర్తిని సన్మానిస్తున్న డాక్టర్ ఆశావాది ప్రకాశరావు, టి.జి. భరత్, కెవిర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి

భావితరాలకు చక్కటి బాటలు వేసి సమాజ హితం కోరేది కవిత్వం అని డాక్టర్ ఆశావాది ప్రకాశరావు చెప్పారని బెజవాడ కనకదుర్గదేవస్థానం ధర్మకర్త వేదాంతం రాజగోపాలచక్రవర్తి అన్నారు. 'డాక్టర్ ఆశావాది ప్రకాశరావు సారస్వత సమ్యగ్వీక్షణం' పేర గురు, శుక్రవారాల్లో కర్నూలు కెవిఆర్ డిగ్రీ మహిళా కళాశాలలో ప్రభుత్వ తెలుగు, ఆంగ్ల, చరిత్ర శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల నుంచి 60కి పైగా పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వేదాంత రాజగోపాల చక్రవరి మాట్లాడుతూ ఆలోచనలో అంబేద్కర్ భావజాలం, దేశభక్తిలో గురజాడ కవిత్వం, ప్రశ్నించడంలో శ్రీశ్రీ ఆశావాది కవిత్వంలో విరివిగా కనిపిస్తుందని వివరించారు. చల్లని వెన్నెల కురిసే పద్యమనే కవిత్వపు పూదోటకు ఆశావాది తోటమాలి అని అన్నారు. సమాజంలోని కుల, మత, జాతి వివక్ష లాంటి రుగ్మతలను తగ్గించేందుకు ఆయన రాసిన కవిత్వంలోని ప్రత్యేకతలను తెలిపారు. నిమ్నజాతిలో పుట్టిన ఆశావాది తన సాహిత్య సభల్లో నేను పలానా జాతివాడినని గర్వంగా చెప్పుకునే గొప్పవ్యక్తిత్వం ఆయనదని చెప్పారు. మహిళా కళాశాలలో నిర్వహించే ఈ సదస్సు అందరికీ మేల్కొలుపు కావాలన్నారు. మహిళలు ప్రశ్నించే, పోరాడే తత్వం అలవర్చుకుని అకృత్యాలను దుర్గాదేవిలా అంతమొందించాలని సూచించారు. డాక్టర్ ఆశావాది ప్రకాశరావు మాట్లాడుతూ నాపేరున జాతీయ సదస్సు నిర్వహించడం బిరుదులు పొందిన ఆనందం కలిగిందని తెలిపారు. చేతవెన్నముద్ద చెంగల్వ పూదండ పద్యం చెప్పి దానిని మరో అర్థంలో సమాజంలో రుగ్మతలపై పోరాట తత్వాన్ని వివరించారు. ప్రశ్నించే గుణం భావితరాలు అలవర్చుకోవాలని సూచించారు. పారిశ్రామిక వేత్త టిజి భరత్ మాట్లాడుతూ డాక్టర్ ఆశావాది ప్రకాశరావు గురించి విన్నాక సాహిత్యంలోని అనేక విషయాలు తెలిశాయని, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుకు ఆయన పేరు ఎక్కేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కెవిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సివి.రాజేశ్వరి, సదస్సు సంచాలకులు శ్రీదేవి, ఉపసంచాలకులు ఇందిరాశాంతి, యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ తంగిరాల ఈశ్వర్‌రెడ్డి, ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొపెసర్ శరత్ జ్యోస్న రాణి, రిటైర్డ్ ప్రిన్సిపల్ వరలక్ష్మి, శాంతమ్మ, పాల్గొన్నారు.

# విజయవాడ సిటీ పోలీస్ వెబ్‌సైట్ ప్రారంభం

**దశలవారీగా అన్ని జిల్లాలకు విస్తరణ : డిజిపి**

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

విజయవాడ సిటీ పోలీస్ వెబ్‌సైట్‌ను రాష్ట్ర డిజిపి ఎన్ సాంబశివరావు తన క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రారంభించారు. వెబ్‌సైట్‌తో పాటు సిటీ పోలీస్ ఫేస్‌బుక్ పేజ్‌నూ లాంఛ్ చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా వీటిని ప్రవేశపెట్టినందుకు విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్, డిసిపిలు పాలరాజు, అశోక్‌కుమార్‌లను అభినందించారు. ఈ సర్వీసులను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. విజయవాడలో ప్రారంభంకానున్న ఉమెన్ పార్లమెంట్ సందర్భంగా వెబ్‌సైట్ ప్రారంభంకావడం హర్షణీయమన్నారు. పోలీస్ వెబ్‌సైట్ ద్వారా నగరానికి చెందిన పూర్తి సమాచారం సహా తొమ్మిది సర్వీసులను అందిస్తున్నట్లు తెలిపారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, ఎఫ్ఐఆర్ స్టేటస్ తదితర వివరాలను ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు ఉందన్నారు. గూగుల్ లైవ్ ద్వారా విజయవాడ వాసులు ఎప్పటి కప్పుడు ట్రాఫిక్ పరిస్థితులను తెలుసుకుని తమ ప్రయాణ మార్గాన్ని మార్చుకునే అవకాశం కూడా ఉందన్నారు. విజయ వాడ సిటీ పోలీస్ వెబ్‌సైట్‌ను ఒక మోడల్‌గా తీసుకుని రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు, పోలీస్ సెంటర్లకు త్వరలోనే ప్రత్యేక వెబ్‌సైట్లను ప్రారంభిస్తామని డిజిపి సాంబశివరావు వెల్లడించారు.



**చీరాల కేసులో ఒత్తిళ్లు లేవు..**

ప్రకాశం జిల్లా చీరాలలో విలేకరిపై జరిగిన దాడి బాధాకరమని డిజిపి వ్యాఖ్యానించారు. నిందితులపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కేసు విషయంలో తమపై ఎలాంటి ఒత్తిళ్లూ లేవని స్పష్టం చేశారు. అయితే తమకు సాక్ష్యాధారాలు ముఖ్యమని చెప్పారు. ఇరు వర్గాలు కౌంటరు కేసులు పెట్టుకున్నారని, ప్రకాశం ఎస్‌పితో ఈ కేసు విషయం మాట్లాడానని డిజిపి తెలిపారు. అనంతపురంలో ఒక మహిళపై దాడి చేసిన టిడిపి సర్పంచ్‌పైనా చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులకు న్యాయం చేయాలంటే బలమైన సాక్ష్యాలు అవసరమని, వాటిని సేకరించి కోర్టుకు సమర్పిస్తామని డిజిపి తెలిపారు.



## శానిటరీ ఇన్‌స్పెక్టరుపై చర్యలు తీసుకోవాలి

- సిపిఎం నగర కార్యదర్శి నాగేంద్రకుమార్

**ప్రజాశక్తి- అనంతపురం సిటీ**

అనంతపురం నగర పాలక సంస్థలోని 3వ సర్కిల్‌లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికురాలు రేవతిపై వేధింపులకు పాల్పడిన శానిటరీ ఇన్‌స్పెక్టరుపై తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం అనంతపురం నగర కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికురాలు రేవతి వేధింపులు భరించలేక ఈనెల 8న ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను గురువారం సిపిఎం, సిఐటియు నాయకులు పరామర్శించారు. ఆమె స్పృహలో లేకపోవడంతో ఆమె భర్త సురేంద్రతో సంఘటన వివరాలను తెలుసుకున్నారు. పారిశుధ్య పర్యవేక్షకుడు సురేంద్ర వేధింపుల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడిందని పేర్కొన్నారు.


**LAURUS Labs**
Knowledge . Innovation . Excellence

(CIN: L24239AP2005PLC047518)

**Regd.Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

STATEMENT OF UNAUDITED STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31.12.2016

(Rs. in millions)

| SL. No. | Particulars | Quarter ended 31.12.2016 (Unaudited) | Quarter ended 30.09.2016 (Unaudited) (Refer Note No. 2) | Quarter ended 31.12.2015 (Unaudited) (Refer Note No. 2) | Nine months ended 31.12.2016 (Unaudited) | Nine months ended 31.12.2015 (Unaudited) (Refer Note No. 2) | Year ended 31.03.2016 (Audited) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | **Income from Operations** | | | | | | |
| | a) Net sales/income from operations (inclusive of excise duty) | 4,933.18 | 5,175.08 | 4,450.55 | 14,200.41 | 13,006.24 | 17,791.90 |
| | b) Other operating income | 121.28 | 79.08 | 50.43 | 259.04 | 172.77 | 301.93 |
| | **Total income from Operations (inclusive of excise duty)** | **5,054.46** | **5,254.16** | **4,500.98** | **14,459.45** | **13,179.01** | **18,093.83** |
| 2 | **Expenses** | | | | | | |
| | a) Cost of materials consumed | 2,730.16 | 3,027.58 | 2,788.44 | 7,960.60 | 8,091.69 | 10,145.06 |
| | b) Purchase of stock-in-trade | 26.05 | 64.14 | 53.50 | 101.36 | 114.58 | 149.50 |
| | c) Changes in inventories of finished goods, work-in-progress and stock-in-trade | 43.33 | (268.50) | (436.95) | (318.72) | (704.82) | (250.78) |
| | d) Employee benefit expense | 540.02 | 532.65 | 418.36 | 1,587.61 | 1,231.99 | 1,699.86 |
| | e) Depreciation and amortisation expense | 263.45 | 253.30 | 236.32 | 762.68 | 610.03 | 857.88 |
| | f) Other expenses | 722.43 | 794.89 | 675.66 | 2,148.36 | 1,915.22 | 2,602.64 |
| | **Total Expenses** | **4,325.44** | **4,404.06** | **3,735.33** | **12,241.89** | **11,258.69** | **15,204.16** |
| 3 | **Profit from operations before other income and finance costs (1-2)** | **729.02** | **850.10** | **765.65** | **2,217.56** | **1,920.32** | **2,889.67** |
| 4 | Other income | 122.98 | 76.13 | 17.20 | 218.64 | 67.32 | 82.91 |
| 5 | **Profit before finance costs (3+4)** | **852.00** | **926.23** | **782.85** | **2,436.20** | **1,987.64** | **2,972.58** |
| 6 | Finance costs | 296.53 | 246.50 | 294.30 | 821.38 | 873.01 | 1,177.03 |
| 7 | **Profit before tax (5-6)** | **555.47** | **679.73** | **488.55** | **1,614.82** | **1,114.63** | **1,795.55** |
| 8 | Tax expense | 81.30 | 171.44 | 86.28 | 332.33 | 202.27 | 349.03 |
| 9 | **Net profit for the period/ year (7-8)** | **474.17** | **508.29** | **402.27** | **1,282.49** | **912.36** | **1,446.52** |
| 10 | Other comprehensive income | (1.89) | 0.31 | (0.40) | (5.17) | (2.94) | (8.06) |
| 11 | **Total comprehensive income (9+10)** | **472.28** | **508.60** | **401.87** | **1,277.32** | **909.42** | **1,438.46** |
| 12 | Paid-up equity share capital (face value Rs. 10/- each) | 1,057.56 | 987.47 | 157.67 | 1,057.56 | 157.67 | 157.67 |
| 13 | Other equity | | | | | | 7,899.94 |
| 14 | **Earnings per equity share (face value Rs. 10/- each)** | | | | | | |
| | - Basic (Rs.) | 4.74 | 5.45 | 6.38 | 14.74 | 14.62 | 23.29 |
| | - Diluted (Rs.) | 4.72 | 5.13 | 4.07 | 12.88 | 9.29 | 14.78 |
| | | (Not annualised) | (Not annualised) | (Not annualised) | (Not annualised) | (Not annualised) | |

**Notes**

1 The Company has completed the Initial Public Offer (IPO) of 31,116,785 equity shares of Rs.10 each at an issue price of Rs.428 per share (Rs. 388 per share for eligible employees), consisting of fresh issue of 7,009,345 equity shares and an offer for sale of 24,107,440 equity shares by selling shareholders. The equity shares of the Company were listed on BSE Limited ("BSE") and National Stock Exchange of India Limited ("NSE"), w.e.f from December 19, 2016. Accordingly, the unaudited standalone financial results for the quarter and nine months period ended December 31, 2016 are being prepared for the first time in accordance with the Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (the "Listing Regulations").

2 The above standalone financial results as reviewed by the audit committee have been approved by board of directors at its meeting held on February 09, 2017. A limited review of the results for the quarter and nine months period ended December 31, 2016 have been carried out by our Statutory Auditors. The standalone financial results and other financial information for the quarter ended September 30, 2016 and for the quarter and nine months ended December 31, 2015 have not been audited or reviewed by the statutory auditors. However, the management has exercised necessary due diligence to ensure that the unaudited standalone financial results provide a true and fair view of the companies affairs.

3 The Company has adopted Indian Accounting standards (Ind AS) prescribed under section133 of the Companies Act, 2013, read with relevant rules issued thereunder. The date of transition in to Ind AS is April 01, 2015 and accordingly, these unaudited standalone financial results have been prepared in accordance with the recognition and measurement principles laid down in Ind AS 34 "Interim Financial Reporting" and other accounting principles generally accepted in India. The impact of transition has been accounted for in the opening reserves and the comparative period figures have been reinstated accordingly.

4 There is a possibility that these quarterly results may require adjustment before constituting the final Ind AS financial statements as of and for the year ending March 31, 2017 due to changes in financial reporting requirements arising from new or revised standards or interpretations issued by MCA or changes in the use of one or more optional exemptions from full retrospective application as committed under Ind AS 101.

5 The details of utilisation of IPO proceeds - Rs. 2,847.55 Million (net off IPO related expenses including service tax - Rs.149.55 Million) are as follows:

| Particulars | As per Prospectus | Utilised upto December 31, 2016 | Unutilised amount as at December 31, 2016 |
|---|---|---|---|
| Pre-payment of term loans | 2,262.90 | 2,262.90 | - |
| General corporate purposes | 584.65 | 419.87 | 164.78 |
| **Total** | **2,847.55** | **2,682.77** | **164.78** |

Unutilised amounts of the IPO proceeds as at December 31, 2016 have been temporarily parked in fixed deposit with bank and has been subsequently utilised for the above mentioned purpose.

6 The Company has estimated Rs. 644.00 Million (inclusive of service tax) as IPO related expenses. Of such IPO related expenses, certain expenses (such as listing fee) aggregating to Rs. 5.78 Million are directly attributable to the Company. Remaining IPO related expenses aggregating to Rs. 638.22 Million, have been allocated between the Company (Rs. 143.77 Million) and the selling shareholders (Rs. 494.45 Million) in proportion to the equity shares allotted to the public as fresh issue by the Company and under offer for sale by the selling shareholders. Till December 31, 2016, an amount of Rs. 419.17 Million has been incurred towards IPO related expenses and the remaining amount of Rs. 224.83 Million will be utilised in due course. As at December 31, 2016, the total attributable amount to the Company has been adjusted towards securities premium.

7 The Company is engaged in the manufacture of Active Pharmaceutical Ingredients and Intermediates and the same constitutes a single reportable business segment as per Ind AS 108.

8 During the quarter ended September 30, 2016, the Company on July 27, 2016, has allotted 73,971,303 equity shares of Rs. 10/- each to the then existing shareholders of the Company as Bonus shares in the ratio of 3:1. Accordingly, the earnings per share has been adjusted for bonus issue for previous periods presented in accordance with the requirements of Indian Accounting Standard (Ind AS) 33 - Earnings per share.

9 Reconciliation between standalone financial results as per previous GAAP and Ind AS for the quarter and nine months period ended December 31, 2015:

| Particulars | Quarter ended December 31, 2015 | Nine months period ended December 31, 2015 |
|---|---|---|
| **Net profit under previous GAAP** | **408.89** | **874.74** |
| *Adjustments:* | | |
| Mark-to-market adjustment on forward contracts | (12.06) | 23.96 |
| Amortisation of premium on forward contracts | 0.46 | 19.87 |
| Re-measurement gains on employee benefit defined benefit plans | 0.59 | 9.56 |
| Others | 0.58 | 2.71 |
| Deferred tax on temporary differences | 3.81 | (18.48) |
| **Net profit under Ind AS** | **402.27** | **912.36** |

By order of the Board
For **Laurus Labs Limited**

Place : Hyderabad
Date : February 09, 2017

**Dr. Satyanarayana Chava**
Whole Time Director & Chief Executive Officer